17 వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 21 జూన్ 2024 | పేజీలు 10





# నో బుక్స్.. నో క్లాస్...

**నివేదికల పేరిట..**
**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. పుణ్యకాలం గడిపేస్తున్న విద్యాశాఖ అధికారులు...**

**ఆర్థిక భారంతో అప్పుల పాలవుతున్న తల్లిదండ్రులు...**

## పుస్తకాలు కొనకపోతే తరగతులకు అనుమతించని విద్యాసంస్థలు...

ఒకటవ తేదీ వరకు గడువు ఇవ్వాలని కోరుతున్న తల్లిదండ్రులు

ససేమిరా.. అంటూ విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్న ఉపాధ్యాయులు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

నో బుక్స్.. నో క్లాస్... చాలా క్లారిటీగా ఏమాత్రం మొహమాటం లేకుండా ముఖం పైనే పుస్తకాలు కొనకపోతే తరగతులకు అనుమతించమని చెప్పేస్తున్నారు కార్పొరేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు. విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ.. తమ పాఠశాల పేరును ముద్రించి విక్రయించే పుస్తకాలను కొని తీరాల్సిందే అంటూ హుకుం జారీ చేస్తున్నారు. సరే అలాగే కొంటాం.

కనీసం ఒకటవ తేదీ వరకు అయినా గడువు ఇవ్వండని విద్యార్థి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్న ససే మీరా అంటూ విద్యార్థులపై ఆయా తరగతుల ఉపాధ్యాయులు ఒత్తిడి చేస్తున్నారు. యూకేజీ, ఒకటవ తరగతి విద్యార్థులకు సైతం సమయం ఇవ్వడంలో మినహాయింపు ఇవ్వడం లేదు. పొద్దున లేచి పిల్లల్ని స్కూళ్లకు పంపించాలంటే విద్యార్థుల తల్లిదండ్రులు హడలిపోయే పరిస్థితిని

మిగతా 4లో

**నో బుక్స్.. నో క్లాస్...**

అసలు పుస్తకాలు ముద్రించి అమ్మడమే విద్యా హక్కు చట్టానికి విరుద్ధమైతే పాఠశాల పేరిట ముద్రించిన పుస్తకాలను కొని తీరాల్సిందే అని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్న నారాయణ, భాష్యం, కేశవరెడ్డి, శ్రీ చైతన్య, ఎస్సార్, మాంటిసోరి, ప్రతిభ వంటి విద్యాసంస్థలపై చర్యలకు ఉపక్రమించాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు నివేదికల పేరిట.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. పుణ్యకాలం గడిపేస్తున్నారు.




### సొల్లాపురం గ్రామంలో

# కేంద్ర కరువు బృందం పర్యటన

- రైతులతో కరువు పరిస్థితులు అడిగి తెలుసుకున్న సభ్యులు
- ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలన

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
కనేకల్ మండలంలోని సొల్లాపురం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో బుధవారం రబీ 2023-24లో కరువు పరిస్థితిపై క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రటరీ , సిఈఓ, పి.ఎం.ఎఫ్.బి.వై డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్, న్యూఢిల్లీ) రితేష్ చౌహాన్ ఐ.ఏ.ఎస్, హైదరాబాద్ డిటిఈ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్ను స్వామి, న్యూఢిల్లీ ఎంఎంసిఎఫ్సి డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ దూబే, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, తదితరులు రైతులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో కరువు పరిస్థితిపై ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా అధికారులు కేంద్ర కరువు బృందానికి వివరించారు. ఈ సందర్భంగా సమావేశంలో రైతు వెంకటరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో 2023 రబీ సీజన్ లో పపుశెనగ పంట

మిగతా 3లో

### వసతి గృహంలో

# మరమ్మతులు చేపట్టాలి

- విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మేజర్ న్యూస్ :**
సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహములో అవసరమైన మరమ్మతులు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడిపత్రి పట్టణంలోని నందలపాడు వద్దనున్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో మరుగుదొడ్లు, టాప్, తదితర అవసరమైన అన్ని రకాల మరమ్మతులు చేపట్టాలని ఆదేశిం చారు. వసతి గృహంలో సకల సదుపాయాలను కల్పించడం జరుగుతుం దని, విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పన చేపట్టాలన్నారు. వసతి గృహాన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ మధుసూదన్ రావు, ఏఎస్డబ్ల్యూఓ ఫక్కీరయ్య, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.


04 తీవ్ర వర్షాభావంతో
**పంటలు దెబ్బతిన్నాయ్...**
కరువు రైతును ఆదుకోండి



కేంద్ర కరువు బృందాన్ని కోరిన వ్యవసాయ అధికారులు, రైతులు

04 పరిపూర్ణ ఆరోగ్యానికి
**యోగా తోడ్పడుతుంది**
ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

08 ఐఎస్ఓ ప్రమాణాలతో
**తహశీల్దార్ కార్యాలయం ఉండాలి**
స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో మరమ్మతు పనులను చేపట్టాలి
తాడిపత్రి తహశీల్దర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్


### బీసీ వసతి గృహాల్లో

# విరివిగా ఖాళీ సీట్లు

- అడ్మిషన్లు జరుగుతున్నాయి... విద్యార్థులు త్వరితగతిన చేరాలి..
- రెన్యువల్ విద్యార్థులు రెండు రోజుల్లో వసతి గృహాలకు రావాలి..
- ఈ ఏడాది కళ్యాణదుర్గంలో నూతనంగా బీసీ బాలికల వసతి గృహం ప్రారంభం
- వివరాల కోసం సహాయ సంక్షేమ అధికారులను సంప్రందించండి..
- జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి ఖుష్బు కొరారి..



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**
అనంతపురము జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు విరివిగా ఖాళీ సీట్లు ఉన్నాయని, పాఠశాలలు ప్రారంభమై పది రోజులు కావాస్తోందని విద్యార్థులు వెంటనే వసతి గృహాలకు వెళ్లి అడ్మిషన్లు పొందాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 38 ప్రభుత్వ బి.సి. ప్రీమెట్రిక్ వసతిగృహములు, 17 పోస్ట్ మెట్రిక్ వసతిగృహాలు ఉన్నాయన్నారు. ఈ విద్యా సంవత్సరమునకు వివిద తరగతులకు చెందిన 5,178 రెన్యూవల్ విద్యార్థులు (3,740 మంది ప్రీమెట్రిక్ విద్యార్థులు, 1438 మంది పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు) హాజరు కావాల్సి ఉందన్నారు. కానీ ఇంత వరకు 2,295 మంది విద్యార్థులు (1806 మంది ప్రీమెట్రిక్ విద్యా ర్థులు, 489 మంది పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు) మాత్రమే హాజరయ్యార న్నారు. ఇంకా 2.883 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉందని తెలిపారు.పాఠశాలలు ,కళాశాలలు ప్రారంభించి

మిగతా 2లో

## భక్తి శ్రద్ధలతో గంధం మహోత్సవం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం , మండల పరిధిలోని చెరువు కట్టపై వెలిసిన హజరత్ సయ్యద్ ఖాదర్ మోహిద్దీన్ షా ఖాదిరి స్వామి వారి 140 వ వార్షిక గంధం, ఉరుసు మహోత్సవాలు గురువారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. గంధం పూల పల్లకి అనంతపురం పాత ఊరు పవర్ హౌస్ వద్దనున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహబూబ్ సాబ్ వారి ఇంటి నుండి పూల చాందిని డెకరేషన్ల పకీర్ల జల్సాలతో మేల తాళాల నడుమ హిందూ, ముస్లిం సోదరులు సమైక్యంగా ఊరేగింపులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బనగానపల్లెకు చెందిన హజరత్ సయ్యద్ అహ్మద్ బాదుషా స్వామి వారి తనయులు సద్గురులు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాదుషా స్వామివారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ ఉత్సవాలను హమ్ దర్ద్ దర్గా కమిటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. గంధం, ఉత్సవ వేడుకల భాగంగా బుధవారం రాత్రి చెరువు కట్ట పై వెలసిన దర్గాలో భక్తాదులు , ప్రజలు తమ మొక్కుబడులను చెల్లించుకుని ప్రత్యేక దైవ ప్రార్థనలు నిర్వహించారు.

గంధము సందర్భంగా దర్గా వద్ద పూల తోరణాలు, విద్యుత్ దీపాలంకరణ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే దర్గా వద్ద పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ దర్శనం చేసుకున్నారు. రేపటి రోజు శుక్రవారం రాత్రి ప్రఖ్యాతి గాంచిన ఉర్దూ సంగీత కళాకారుల ఆధ్వర్యంలో ఖవ్వాలి కార్యక్రమం జరగనున్నట్లు దర్గా కమిటీ మరియు కార్యనిర్వాహక సభ్యులు తెలిపారు. కావున ఈ దైవ కార్యములో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని దర్గా కమిటీ కోరింది.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

### ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు అనుసరించి సమయపాలన పాటించాలని, లేకుంటే శాఖా పరమైన చర్యలు తప్పవని ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు హెచ్చరించారు. గురువారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని రాకెట్ల, చిన్న ముష్టూర్, పెద్ద కౌకుంట్ల సచివాలయాలలో ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు వెంకటేశులు, నాగభూషణ, గౌతమి నుంచి హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించి, తమ పరిధిలోని విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను గ్రామ ప్రజలకు సకాలంలో అందచేయాలని తెలిపారు. సాయంత్రం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో డిజిటల్ అసిస్టెంట్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. సెక్యూరిటీ బేస్డ్ సర్టిఫికెట్లు వాడుకలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రతి సచివాలయం నుండి ప్రతిరోజు కనీసం 10 ఈ... సర్వీసెస్ లను డెలివరీ చేయుట, ఉదయం 10 గంటలలోపు విధిగా విధుల్లో చేరుకోవాలన్న అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి జయరాములు, డిజిటల్ సహాయకులు నూర్ మొహమ్మద్, నాగవేణి, మస్తాన్, మొహమ్మద్ షబీర్ సయ్యద్, ప్రసన్న, నూర్ భాషా, ఎర్రి స్వామి, అహమ్మద్, శ్రీకాంత్, సాగర్ కుమార్, సునీత, పరమేష్ నాయక్, తేజేష్, మహబూబ్ బాషా, రోజా, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రంథాలయంలోని పుస్తకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శాఖా గ్రంథాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపిడిఓ) జి రఘునాథ్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఎం.పీ.డీ.వో గ్రంథాలయంలోని పుస్తకాలను పరిశీలించి మాట్లాడుతూ పాఠకుల, విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయం నందు ఉన్నాయని, వాటిని ప్రజలందరూ సద్వినియోగం పరుచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎంపీడీవో మరియు ఎంపీడీవో స్టాఫ్ మరియు గ్రంథాలయ అధికారిని హెచ్. ఉషారాణి పాల్గొనడం జరిగింది.



## రైతులను ఆదుకొని వారికి తోడ్పాటు అందించండి

### - యువ నాయకుడు అమిలినేని యశ్వంత్

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కణేకల్లు మండలం సల్లాపురం గ్రామంలో ప్రధానమంత్రి పసల్ భీమా యోజన సీఈవో రితేష్ చౌహాన్, జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఇతర అధికారుల బృందం పంట నష్ట వివరాల గురుంచి తెలుసుకునేందుకు వచ్చారన్న విషయం తెలుసుకుని హుటాహుటిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తనయులు, యువ నాయకుడు అమిలినేని యశ్వంత్ చౌదరి అక్కడకు వెళ్లి అధికారుల బృందానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన కళ్యాణదుర్గం ప్రాంతంలో నిత్యం కరువుతో ఇబ్బందులు



పడే రైతులు, అక్కడక్కడ ఉన్న నీటితో పంటలు వేసుకున్న రైతులకు పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలతో పూర్తిగా నష్టపోతున్నారని, జిల్లా మొత్తం ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని రైతులకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలన్నారు. అధికారుల బృందం సానుకూలంగా స్పందించిందని అయన తెలిపారు.



## ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు డివిజన్‌లోని తహసిల్దార్ వారి కార్యాలయములలో ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రెవిన్యూ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరగినది. ఈ కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు తహసిల్దార్ వారి కార్యాలయములో కూడా రెవిన్యూ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరగినది. ఈ కార్యక్రమములో రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించిన విధి విధానాలు, డిపార్ట్మెంట్ యొక్క ఆవిర్భావం నుంచి జరిగిన సంస్కరణలు,రెవిన్యూ డిపార్ట్మెంటు వారు అందించే సేవలు విద్యార్థులకు,రైతులకు అవగాహన కల్పించడం, రైతుల నుంచి సలహాలు, రెవిన్యూ రికార్డులు అయిన అడంగల్ 1బి, ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ బోర్డు భూముల ప్రదర్శన, రెవిన్యూ డిపార్టుమెంటులో పదవి విరమణ చేసిన తహసిల్దార్ ఈవో రాముడు, వెంకటాచలపతి మరియు ఆది లింగయ్య లకు సన్మాన కార్యక్రమం, విధులు బాగా చేసిన ఉద్యోగస్తులకు సన్మాన కార్యక్రమములను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ అధికారి వి శ్రీనివాసులు రెడ్డి, తహసిల్దార్ గుంతకల్లు ఎ.శేషఫని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయ సిబ్బంది, తహసిల్దారు కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొనడం జరిగినది.

## తప్పిపోయిన పదేళ్ల బాలుడిని తండ్రికి అప్పగింత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో పాత బస్టాండ్ వద్ద రాత్రి సమయంలో అటు ఇటు తిరుగుతున్న పదేళ్ల బాలుడిని గుర్తించిన పోలీసులు ఆపద్బాంధవ ట్రస్ట్ కు సమాచారం అందించి వివరాలు సేకరించి తన తండ్రికి అప్పగించిన సేవా తత్పరత గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన పదేళ్ల బాలుడు రెండు రోజుల క్రితం మాసిన గుడ్డలతో



స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అటు ఇటు తిరుగుతుండగా ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు, ఎస్ఐ రాఘవేంద్రప్ప, పోలీస్ కానిస్టేబుల్ కులశేఖర్ గుర్తించి స్టేషన్ కు తీసుకెళ్లారు. బాలుడు తన కుటుంబ వివరాలు తెలుపకపోవడంతో అక్కడే భోజనం పెట్టి రాత్రికి ఆశ్రయమిచ్చారు. ఉదయమే ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళికి సమాచారం అందజేశారు. దీంతో వేల్పుల మురళి పూర్తి వివరాలు సేకరించగా బాలుడు ఇందిరానగర్ కు చెందిన వాడిగా గుర్తించారు. పిల్లాడికి తండ్రి , ఇద్దరు అన్నలు, ఒక తమ్ముడు ఉన్నారని, తల్లి లేదన్న సమాచారాన్ని సేకరించారు. స్థానికుల ద్వారా తండ్రికి సమాచారం ఇచ్చి పోలీస్ స్టేషన్ కు పిలిపించి బాలుడిని తండ్రికి అప్పగించారు. పోలీసులు తండ్రికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో బాబును తనతోనే జాగ్రత్తగా పెట్టుకుంటానని తెలిపాడు. సీఐ సురేష్ బాబు, ఎస్సై రాఘవేంద్రప్ప ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులను అభినందించి భవిష్యత్తులో ఇలాంటి సేవలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాల్లో విరివిగా ఖాళీ సీట్లు

▸▸ మొదటి పేజీ తరువాయి

10 రోజులు దాటినా కూడ విద్యార్థులు ఇంకనూ హాజరు కాలేదని, రెన్యూవల్ విద్యార్థులం దరిని హాస్టల్ వసతి కావలెనన్న రెండు రోజుల లోపల సంబంధిత వసతిగృహాలనందు హాజరు కావాలని, లేకుంటే హాస్టల్ వసతి కోల్పో తారని తెలిపారు. అయితే జిల్లాలోని కళ్యాణదుర్గంలో ఈ విద్యా సంవ త్సరం నూతనంగా బి.సి. బాలికల వసతి గృహము ప్రారంభ మైందన్నారు. 3వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న బాలికలు ఈ అవకాశమును వినియోగించుకోవాలని తెలిపారు. అడ్మిషన్ల కోసం వసతిగృహ సంక్షేమాధికారిణి పోన్ నెం. 80086 71755 కు సంప్రదించాలని తెలిపారు. 38 ప్రీమెట్రిక్ వసతి గృహములో నూత అడ్మిషన్లకు బాలురకు 3,103 సీట్లు, బాలికలకు1,364 సీట్లు ఉన్నాయి. 17 పోస్ట్ మెట్రిక్ వసతి గృహము లనందు నూతన అడ్మిషన్లు బాలురకు 622 సీట్లు, బాలికల కొరకు 547 సీట్లు ఉన్నాయన్నారు. అర్హులైన బి.సి, యస్.సి, యస్.టి, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వసతిగృహాలలో ఉచిత వసతి నాణ్యమైన భోజనము, దుప్పట్లు, కాస్మోటిక్ ఛార్జీలు ఇస్తామని తెలిపారు. రెన్యూవల్, నూతన అడ్మిషన్ల వివరాల కోసం సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారులకు ఫోన్ చేయాలని తెలిపారు. అనంతపురము డివిజన్ ఏఎస్‌డబ్ల్యూవో సుబాషిణి సెల్ నెం. 9618998334, తాడిపత్రి డివిజన్ కె.రంగమ్మ 9440557253, కళ్యాణదుర్గం డివిజన్ గంగాద్రి సెల్ నెం. 9346558001కు సంప్రదించాలని తెలిపారు.

## పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి కావడం శుభ పరిణామం...

### జనసేన జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు పిఠాపురం శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పదవి ఎన్డీఏ కూటమి ఇవ్వడం శుభ పరిణామమని జనసేన జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేసి తమ హర్షం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సారథ్యంలో జన రంజక పరిపాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూస్తారని సంజీవ నాయుడు పేర్కొన్నారు. అనంతరం జేఎన్టీయూ క్యాంపస్ లో విద్యార్థుల సమక్షంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బలిజ కుల పెద్దలు పేరూరు శ్రీనివాసులు, వెన్నెల కృష్ణ, బండమీదపల్లి గోపాలు, అనంతపురం నగర జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు గ్రంథిదివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, జనసేన నాయకులు తోట ప్రకాష్, తేజేష్ కుమార్, మనేరు సురేష్,చరణ్ జనసేన వీర మహిళ పేరూరు మహాలక్ష్మి, నాయకులు బళ్లారి సుధాకర్, కార్తీక్ రాయల్, యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డి. హిరేహాల్ శాఖ గ్రంథాలయంను తనిఖీ చేసిన సంస్థ కార్యదర్శి పి రమ



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం ఆధీనం లో పనిచేయుచున్న డి.హిరేహాల్ శాఖా గ్రంథాలయంను గురువారం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. మరియు గ్రంథాలయం పన్ను వసూలు గురించి ఇఓఆర్‌డి తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని హెచ్ .ఉషారాణి మరియు పాఠకులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాల గ్రిల్ ఏర్పాటు కోసం.. గ్రీన్ కో కంపెనీ రూ.2 లక్షలు సహాయం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల వరండాకు గ్రిల్ ఏర్పాటు చేయడానికి గ్రీన్ కో కంపెనీ వారు రెండు లక్షల విలువ చేసే మూడున్నర టన్నుల ఐరన్ పాఠశాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల వరండాకు గ్రిల్ ఏర్పాటుకు అడిగిన వెంటనే గ్రీన్ కో కంపెనీ ముందుకు వచ్చి రెండు లక్షలు విలువచేసే ఐరన్ ఇవ్వడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటప్రసాద్, ఉపాధ్యాయ బృందం వారికి అభినందనలు తెలిపారు.

## కేంద్ర కరువు బృందం పర్యటన

▸▸ మొదటి పేజీ తరువాయి

వచ్చిన పాపన లేదని, వర్షాలు లేక పంట మొత్తం తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడి కనీసం పశువులకు మేత కూడా రాలేదని, పెట్టిన పెట్టుబడి చేతికి అందక తీవ్రంగా నష్టపోయాం. కావున కేంద్ర అధికారులు రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నామన్నారు. రైతు కె.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నాకు ఒక ఆవు, రెండు గేదలు, ఐదు గొర్రెలు ఉన్నాయని, నాకున్న 5.90 ఎకరాలలో విస్తీర్ణంలో పంట సాగు చేసి జీవనం సాగించేవాడినని, గత నవంబర్, డిసెంబర్ నెలలో వర్షాలు లేక వాటికి మేత పెట్టలేక.. మేతను డబ్బులు పెట్టి కొనలేక, పెట్టిన పంట చేతికి అందక పశువులను అమ్మకానికి పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కావున పాడి రైతులకు ఆదుకోవాలని కోరారు. సత్తార్ బాషా మాట్లాడుతూ నేను వ్యవసాయభూమి లేక కూలిగా పోతూ జీవనం సాగించేవాడినని, నేను, నా కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్ళేవాళ్ళమని, ఈ సీజన్ లో వర్షాలు లేక వ్యవసాయ పనులకు వెళ్లలేక మాకున్న100 పని దినాలు అయిపోగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామన్నారు. కావున మమ్మల్ని ప్రభుత్వం వారు ఆదుకోవాలని, ఉపాది హామీ పని దినాలు పెంచాలని కోరారు. రవీంద్ర రెడ్డి అనే గ్రామస్తుడు మాట్లాడుతూ మా గ్రామానికి తాగునీరు కూడా ఇబ్బంది ఉందని, మీరే మా గ్రామాన్ని ఆదుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలించి తయారు చేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం ఈరోజు కనేకల్ మండలంలోని సొల్లాపురం గ్రామంలో పర్యటించడం జరిగిందని, రైతులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించి కరువు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారని, నివేదికను కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర బృందం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, ఉద్యాన శాఖ డిడి రఘునాథరెడ్డి, ఏపీఎమ్ఐపి పిడి ఫిరోజ్ ఖాన్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి

## అనుసంధానం చేయడం హర్షణీయం

**బాధ్యత తీసుకున్న తొలి రోజే గతంలో ఇచ్చిన హామీని చేసి చూపిన కొణిదెల పవన్ కళ్యాణ్**

**ఓబులాపురం గ్రామం జనసేన, టిడిపి సీనియర్ నాయకులతో వాసగిరి మణికంఠ**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవం, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ సమయస్ఫూర్తితో ఆంధ్రరాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అద్భుత విజయం మరియు గుంతకల్లు నియోజకవర్గంలో గుమ్మనూరు జయరాం శాసనసభ్యునిగా మరియు అనంత పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ అఖండ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠను వారి ఇంటిలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో పామిడి మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నిస్వార్థ జనసైనికులు సత్కరించారు. అనంతరం వాసగిరి మణికంఠ నాయకులు, రైతులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయంతో, ప్రజలందరికీ చీకటి రోజులు తొలగిపోయి అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకునే రోజులు వచ్చాయని అందుకు ఉదాహరణ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేస్తూ తీసుకున్న నిర్ణయం చాలా గొప్ప నిర్ణయం అని భవిష్యత్తులో గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు ఆయన సారథ్యంలో అద్భుతంగా పని చేసి పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారంతో ప్రతి ఒక్కరికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.



## బెలుగుప్పలో రెవెన్యూ దినోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు తహసిల్దార్ హరినాథ్ రావు అధ్యక్షతన రైతులు, విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో రెవెన్యూ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి ఏర్పడిన రెవెన్యూ డిపార్ట్మెంట్ వ్యవస్థ లో జనన, మరణాల నుండి చివరి వరకు అనగా అభివృద్ధి ప్రణాళిక బంజర భూములుసాగు, పట్టాదారు పాసుపుస్తకాలు, భూములు సర్వే వగైరా 24 సేవలను ప్రజలకు పాద దర్శకంగా అమలు చెయ్యడం జరుగుతున్నాయి. రైతుల, ప్రజల నిరంతర సేవలో రెవెన్యూ శాఖ కొరకు రెవెన్యూ దినోత్సవం జూన్ 20 తేదీన జరుపుకొనుబడుతుందని తెలిపారు. అందులో భాగంగా బెలుగుప్ప తహసిల్దార్ కార్యాలయంలో గతంలో విఆర్ఓగా సేవలందించి పదవి విరమణ పొందిన శంకర్ రెడ్డికి తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పూలమాలవేసి శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరినాథ్ రావు, ఆర్ ఐ నగేష్ బాబు, విఆర్వోలు రాజశేఖర్, ఎర్రి స్వామి, హనుమంతరావు, చంద్రశేఖర్, బొమ్మన, నగేష్, ఎర్రి స్వామి, వెన్నెల, సర్వేయర్లు వినోద్, ఇస్మాయిల్, వీఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**ఎంపిడిఓ ధర్మసింగ్**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధుల పట్లవైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు పంచాయతీరాజ్ శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని పలువురు అధికారులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పి ఎంపీడీవో కార్యాలయంలో పలువురు అధికారులకు పరిశుద్ధత పరిసరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ నారాయణ స్వామి, అనుష, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎన్ పిహెచ్ఓ ధర్మ సింగ్, పంచాయతీ కార్యదర్శిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడీలో రామ్ చరణ్ కుమార్తె క్లింకారా జన్మదిన వేడుకలు..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ ఆధ్వర్యంలో మెగా వారసురాలు రామ్ చరణ్ ఉపాసన ముద్దుల పట్టి క్లింకారా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక కేంద్రమైన శిరిడి లో ప్రత్యేక పూజలు నిర్వహించి క్లింకారా కోసం ప్రార్థించారు.



## టీడీపీ విజయంలో నారా భువనేశ్వరి పాత్ర చాలా కీలకం

**నిజం గెలవాలన్న కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం తెచ్చారు**

**భువనేశ్వరి సేవల్ని కొనియాడిన టీడీపీ నాయకులు**

**దగ్గుపాటి సూచన మేరకు ఘనంగా భువనేశ్వరి జన్మదిన వేడుకలు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ విజయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పాత్ర కూడా చాలా ఉందని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు టీడీపీ నాయకులు అర్బన్ టీడీపీ కార్యాలయంలో భువనేశ్వరి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేదలకు ఎనలేని సేవలందిస్తున్న మంచి మనసున్న వ్యక్తి నారా భువనేశ్వరి అని కొనియాడారు. నిజం గెలవాలి యాత్రతో టీడీపి పార్టీకి కష్ట సమయంలో కార్యకర్తలకు అండగా ఉన్న ధీర వనిత అన్నారు. కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా ఆమె కార్యక్రమాలు నిర్వహించారన్నారు. భవిష్యత్ లో ఆమె పార్టీకి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లింగారెడ్డి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, మాజీ కార్పొరేటర్ వడ్డే భవాని, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు పరమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఐ ఎం ఎం భాష, ఏలూరి మారుతి నాయుడు, గుడిపూటి సురేష్ చౌదరి, గురు, ఆయేషా, ఎస్ ఎం భాష, బా, బీసీ సంఘం నాయకులు జోగి రాజేంద్ర, జస్వంత్ వ్యాస్ టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## పరిపూర్ణ ఆరోగ్యానికి

# యోగా తోడ్పడుతుంది

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్, బ్రహ్మకుమారిస్, వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నగరంలో ఆర్ట్స్ కాలేజీ నుండి సప్తగిరి సర్కిల్ వరకు ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రాచీన భారతదేశ సంప్రదాయం నుంచి వచ్చిన ఒక గొప్ప వరం యోగ అన్నారు. శరీరమును సమన్వయపరిచి పరిపూర్ణ ఆరోగ్యాన్ని మంచి భావాలను కలిగించేది యోగ , మానసిక సమస్యలను నివారించడంలో యోగా తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ డిఎస్పి ముని రాజా , ఎస్కే యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ ఆచార్య సుధాకర్ బాబు, ఆయుష్ డిపార్ట్మెంట్ ఆయుష్ సీనియర్ వైద్యాధికారులు డాక్టర్ రామకుమార్, డాక్టర్ రఫీక్, డాక్టర్ తిరుపతి నాయుడు, ఆయుష్ సిబ్బంది, బ్రహ్మకుమారి ఈశ్వరి విద్యాలయ సిస్టర్ సరళ, వివేకానంద యోగా కేంద్రం సభ్యులు, వివేకానంద యోగ కేంద్ర అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, యోగ మాస్టర్ వై. ఆంజనేయులు, ఈ ఎన్ మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.






## కేజీబీవీ సీట్ల

# సంఖ్యను పెంచాలి..

**దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థినికి సీటు ఇవ్వాలి...**

**కస్తూర్బా విద్యాలయాల్లో బోధన బోధ నేతర ఖాళీలను భర్తీ చేయాలి..**

**ఎస్ ఓ లు స్థానికంగా ఉండాలి..**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఏ కార్యాలయం వద్ద ఆందోళన...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కరవకు కానాచి అయిన అనంతపురం జిల్లాలో విద్యార్థినిలకు వరప్రదాయని ఆయన కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో సీట్ల సంఖ్యను పెంచడంతోపాటు దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థినికి సీటు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టీవీ టవర్ వద్దనున్న సమగ్ర శిక్ష అభియాన్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుల్లాయి స్వామి లు మాట్లాడుతూ.. కేజీబీవీ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని.. ఖాళీగా ఉన్న బోధన బోధ నేతల పోస్టులను భర్తీ చేయడంతో పాటు ప్రహరీ గోడలు నిర్మించాలన్నారు. కేజీబీవీ బాధ్యతలను ఎస్ ఓ లు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. కొందరు దళారులు కస్తూరిబా విద్యాలయాల్లో సీట్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని అలాంటి వారిని తల్లిదండ్రులు నమ్మొద్దు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అనంతపురం జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్ కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని కుళాయి స్వామి హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర నాయకులు హరికృష్ణ, సమీర్ హర్ష ఆనంద్ విశ్వ సాయి కార్తీక్ ఉ జ్జి ఓబులేసు సుమన్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల

# అప్రమత్తంగా ఉండి...

### వైద్య ఆరోగ్య సిబ్బంది సేవలందించాలి : జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం పొంచి ఉందని, వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు తమ సేవలు అందించాలని జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని కొనకొండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనకొండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి. తేజ ప్రతిమను వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓపికి ఎంతమంది రోగులు వస్తున్నారు, వారిలో జ్వర పీడితులు ఎంతమంది ఉన్నారని, ప్రతిరోజు ఎంతమంది నుంచి రక్తం నమూనాలు సేకరిస్తున్నారని, రక్తపూతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమల ద్వారా మలేరియా, బోదకాలు, డెంగ్యూ, మెదడువాపు, చికెన్ గునియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, వాటి పట్ల పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దోమల నివారణకు ప్రజల నుంచి పూర్తి సహకారం అవసరమని గుర్తు చేశారు. ల్యాబ్ లో పలు రికార్డులను తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ కు అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాలానుగుణ వ్యాధుల పట్ల చేపట్టిన కార్యక్రమాల వివరాలు, కేంద్రంలో అందించే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి ఏ. సత్యనారాయణ, ఉరవకొండ డివిజన్ సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, డాక్టర్ లలిత, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, మండల ఆరోగ్య విస్తరణాధికారి పి. గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, డీఎంవో జిల్లా సిబ్బంది రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నో బుక్స్... నో క్లాస్...

▸▸ మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చాయి నారాయణ, భాష్యం, కేశవరెడ్డి, శ్రీ చైతన్య, ఎస్సార్, మాంటిసోరి, ప్రతిభ తదితర విద్య సంస్థలు. అసలు పుస్తకాలు ముద్రించి అమ్మడమే విద్యా హక్కు చట్టానికి విరుద్ధమైతే పాఠశాల పేరిట ముద్రించిన పుస్తకాలను కొని తీరాల్సిందే అని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్న నారాయణ భాష్యం కేశవరెడ్డి శ్రీ చైతన్య, ఎస్సార్, మాంటిసోరి, ప్రతిభ వంటి విద్యాసంస్థలపై చర్యలకు ఉపక్రమించాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు నివేదికల పేరిట.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. పుణ్యకాలం గరిపేస్తున్నారు. ఫలితంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఒత్తిళ్లను తాళలేక విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పేద దిగువ ఎగువ మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక వడ్డీలను చెల్లించలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. పుస్తకాలు కొంటేనే తరగతులకు అనుమతిస్తామని ఒత్తిడి చేస్తున్న విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా.. నివేదికలంటూ మభ్య పెడతారా..?

### విద్యాశాఖ అధికారులు కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు..



ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు సొంత సంస్థ పేరిట పుస్తకాలు ముద్రించడంతో పాటు అధిక ధరలకు విక్ర యిస్తున్న విషయం విద్యాశాఖ అధి. కారులకు తెలుసు. అయినా కావాలనే విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిర్లక్ష్యాన్ని వీడకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు హెచ్చరించారు.

**సిద్దు, జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం**

### రక్తం ధారపోసి పుస్తకాలు కొనాల్సిన పరిస్థితి..



పుస్తకాలు కొనకపోతే తరగతి గదుల్లోకి అనుమతించ మని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరించడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు రక్తాన్ని ధారపోసి పుస్తకాలు కొనాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పుస్తకాల మాటున కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా విద్యాశాఖ అధికారులు స్పందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు.

**పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

### అప్పుల పాలవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు..



ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పుస్తకాల దోపిడీ వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు. కనీసం గడువు కూడా ఇవ్వకుండా ఒత్తిడి చేస్తుండడంతో అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ఉద్యమిస్తామని ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర హెచ్చరించారు.

**మంజుల నరేంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రగతి శీల విద్యార్థి సంఘం**

## తీవ్ర వర్షాభావంతో పంటలు దెబ్బతిన్నాయ్...

### కరువు రైతును ఆదుకోండి

**కేంద్ర కరువు బృందాన్ని కోరిన వ్యవసాయ అధికారులు, రైతులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తీవ్రమైన వర్షాభావంతో గత రబీ సీజన్లో సాగుచేసిన అన్ని రకాల పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని, కనీసం పెట్టుబడులు కూడా రాని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని,కరువు రైతుకు సాయం అందించి ఆదుకోవాలని వ్యవసాయ అధికారులు, రైతులు కేంద్ర కరువు బృందం అధికారులను కోరారు. గురువారం ( ఇంటర్ మినిస్ట్రీ రియల్ సెంట్రల్ టీం ) కరువు బృందం అధికారులు మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో గత రబీ సీజన్ 2023-24 సంబంధించి జరిగిన నష్టం పై సమగ్ర వివరాలు తెలుసుకునేందుకు రైతులతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. కేంద్ర కరువు బృందం జాయింట్ సెక్రెటరీ రితీష్ చౌహాన్ అధ్యక్షతన డైరెక్టర్ పొన్ను స్వామి, డిప్యూటీ డైరెక్టర్ సునీల్ దుబే, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ రైతుల నుంచి కరువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రబీ సీజన్లో సాగుచేసిన పప్పు శనగ తీవ్ర వర్షాభావంతో పూర్తిగా దెబ్బతినిందని తెలిపారు. దిగుబడులు పూర్తిగా తగ్గిపోయి కనీస పెట్టుబడులు రాకపోవడంతో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని రైతులు కేంద్ర బృందం వద్ద వాపోయారు. ముఖాముఖి అనంతరం నష్టం పై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కేంద్రం బృందం అధికారులు చూశారు. పశు సంవర్ధక శాఖ నుంచి పశువులకు పశుగ్రాసం కరువైందని, బహిరంగ మార్కెట్లో ట్రాక్టర్ వరి గడ్డికి రూ9000లు చొప్పున వెచ్చించి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నింబగల్ వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను కరువు బృందం పరిశీలించింది. మండల వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి నెలకొందని, వాపోయారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ, ఏడిఏ పద్మజ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఏహ్ సాన్ భాష, డి ఏ ఈ అంజుమన్ సుప్రీన్, జేఈఈ పమీద, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధులపై రూరల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి, పంచాయతీ అధికారులకు ఎంపీడీవో పుల్లయ్య, ప్రాథమిక వైద్యధికారి కె. ప్రసాద్ తెలియజేశారు. గురువారం అనంతపురము రూరల్ ఎంపీడీవో సమావేశ భవనంలో పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వారు సమావేశంపై సీజనల్ వ్యాధులు సోకకుండా గ్రామాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలు ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలి, ఎలా నియంత్రించాలి, సోకితే వైద్యం పొందాలి అనే అంశాలపై వివరించారు. వైద్యధికారి కె.ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. గ్రామాలు, కాలనీల్లో వీధులు, మురికికాలువలను పంచాయితీ సిబ్బందితో ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా, కలుషితమైన నీటిని తాగకుండా సురక్షితమైన తాగునీరు తాగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రజలు డ్రేడే పాటించి ఇంట్లోని తొట్టెలు, చెత్తచెదారంను తొలగించుకునేలా సూచించాలన్నారు. ప్రజలకు ఎక్కడైె జ్వరాలు సోకినప్పుడు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏఎన్ఎంలు సంప్రందించి వైద్యం పొందాలని వైద్య సిబ్బంది తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆంజినేయులు, ఇన్‌చార్జ్ ఈవోఆర్డీ దోమోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్‌లో కోతులు మృతి

### – ఆ నీటినే తాగామని గ్రామస్తులు ఆందోళన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లి లో గల త్రాగునీటి సరఫరా ట్యాంకులో 10 కోతులు పడి మృతి చెందగా ఆ నీటిని గ్రామానికి సరఫరా చేశారని గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. గురువారం ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. కోతులు మృతి చెందిన త్రాగునీటిని వదిలిన వాటర్ మెయిన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ అంజయ్యకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్లి తన సిబ్బందితో బ్యాంకులోని నీటిని వదిలి వేయించారు. అయితే అక్కడ మృతి చెందిన కోతి పిల్లలు కనిపించలేదు. పక్కనే ఉన్న సత్యసాయి త్రాగునీటి సరఫరా ట్యాంకులో పరిశీలించారు. అక్కడ మృతి చెందిన ఒక కోతి కనిపించింది. ఒక కోతి అక్కడ నుంచి బయటకు వచ్చింది. కమిషనర్ పరిశీలించిన తరువాత ఆ ట్యాంకు కు చాలా రోజుల నుంచి నీరు వదలడం లేదని తేలింది. నీరే లేకుంటే ఎలా నీరు వదలుతారని గ్రామస్తులకు వివరించినట్లు కమిషనర్ తెలిపారు. కోతులు మృతి చెందిన ట్యాంకు నీటిని త్రాగలేదని తేలినందున గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వారి అనుమానం దీంతో తీరిపోయింది.

## నారాయణ స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : గత నాలుగు సంవ త్సరాల నుంచి మార్షల్ ఆర్ట్స్ లో రామ్ చరణ్ శిక్షణ పొంది కరాటే లో జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయభేరి కొనసా గించారు. మార్షల్స్ లో మాస్టర్ అక్బర్ అలీ వద్ద శిక్షణ చేసి వైట్ బెల్ట్ నుంచి బ్లాక్ బెల్ట్ వరకు శిక్షణ పొంది బ్లాక్ బెల్ట్ ఎగ్జామి నేషన్లో అర్హత సాధిం చగా కదిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ అలాగే ధ్రువీకరణ పత్రాలని అందజేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ విద్యార్థిని, విద్యార్థులకు కరాటే బాక్సింగ్ లాంటి యుద్ధ కలలు ఎంతో ఉప యోగపడతాయని వాళ్లలో మానసికంగా శారీరక దృఢత్వంతో పాటు ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని, అలాగే స్పోర్ట్స్ కోటాలో వచ్చే సర్టిఫి కెట్స్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుం దని తెలిపారు. శిక్షణ ఇచ్చిన మాస్టర్ అక్బర్ అలీ నీ అభినందిం చారు. ఈ కార్యక్రమం లో కరాటే కోచ్ రియాజ్, అలీ ఖాన్, వసుంధర, హారిక పాల్గొన్నారు.



# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలనే లక్ష్యం

కదిరి (అమడగూరు), మేజర్ న్యూస్ : సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని 2047 నాటికి నిర్మూలించడమే లక్ష్యంగా వైద్య సిబ్బం ది పని చేయాలని వైద్యాధికారిని అపర్ణ బుధవారం ప్రపంచ సికిల్ సెల్ డే దినో త్సవం సందర్భంగా అమడగూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి ఆ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఆమె మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకా రంతో సికిల్ సెల్ ప్రభా విత గిరిజన ప్రాంతాల్లో అవగాహన కల్పించా లన్నారు. 40 ఏళ్ల మధ్య గిరిజనుల్లో నిర్ధా రణ పరీక్షలు నిర్వహిం చి కౌన్సిలింగ్ ఇవ్వాల న్నారు. ఈ వ్యాధి నిర్మూలన కోసం ప్రపం చవ్యాప్తంగా అవగా హన దినోత్సవాన్ని పాటిస్తున్నారన్నారు. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న వాళ్లకి ఈ వ్యాధి వస్తుందన్నారు. దీనిని నిరోధించేందుకు గిరిజ నులకు స్కానింగ్ పరీక్షలు ప్రారంభించా మని మొదటి దశ పూర్తి అయిందన్నారు. సకాలంలో ఈ వ్యాధి నిర్ధారించడం వల్ల చికిత్సను వెంటనే ప్రారంభించడానికి అవకాశం ఉంటుంద న్నారు. ఈ వ్యాధి తీవ్రంగా మారకుండా నిరోధించడమే ఉత్తమ మార్గమని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు వివరిస్తూ, రక్త కణాలు సంఖ్య తగ్గడం (రక్త హీనత) కళ్ళు పసుపు రంగులో మారడం, తీవ్రమైన కీళ్ల నొప్పు లు,



ఒళ్ళు నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరచూ వచ్చే అంటు వ్యాధులు, గర్భాదా రణ సమయంలో ఎదురయ్యే సమ స్యలు, అవయవ వైక ల్యం, పెరుగుదల సమస్యలు ఉంటాయ న్నారు. ప్రతి ప్రాథమిక వైద్యశాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు 40 ఏళ్లు ఉన్న వారందరూ చేయించు కోవాల న్నారు. అనంతరం కలెక్టరేట్ నుంచి ఎనుములపల్లి పి హెచ్ సి వరకు ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో సిహెచ్ఓ బాబా ఫక్రుద్దీన్, సంబంధిత వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేలం ద్వారా పంచాయతీకి ఆదాయం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు గ్రామపంచాయతీ కి సంబంధించిన 2024-2025సంవత్సరమునకు సంబందించిన, వారపు సంత, కాంప్లెక్స్ రూములు 20-6-2024న గురువారం ఉదయం 11 గంటలకు చిలమత్తూరు గ్రామ పంచాయతీ కార్యాల యం ( గ్రామ సచివాలయం) వద్ద వేలం నిర్వహించడం జరిగింది. పంచాయతీకి వారపు సంత ద్వారా ఫయాజ్ అనే వ్యక్తి 2లక్షల ముప్పైది ఏడు వేల రూపాయలకు వేలం పాట పాడుకొన్నారు. బస్టాండ్, జంతువధు శాలకు వేలంలో ఎవరు పాట పాడుకోవ డానికి రాకపోవడంతో వాయిదా వేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి రాముల నాయక్ తెలిపారు. కాంప్లెక్స్ రూముల నుండి రూ.10,70,100లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గ్రామపం చాయతీ సర్పంచ్ శ్రీమతి సంధ్య అధ్యక్షతన వేలం నిర్వహించినట్లు పేర్కొన్నారు. డిపాజిట్ 50వేల రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. ఎస్సీకి సంబంధించిన రూము పదివేల రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొన్నారని తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్నదానం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశిస్సులతో ప్రతి గురువారం నిర్వహిస్తున్నట్లుగా చిలమత్తూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నారాయణ సేవను నిర్వహించడమైనది. ఈ సేవలో సుమారు 140మంది గ్రామీణా ప్రాంతాల నుండి ఆరోగ్య పరీక్షలు నిమిత్తం వచ్చువారు, గర్భవతులు, ఆరోగ్య కార్యకర్తలు, కార్మికులు, రైతులు మొదలైన వారు స్వీట్ పొంగల్, పప్పు అన్నం, పెరుగన్నం స్వీకరించారు. అనంతరం బస్టాండు ఆవరణంలో ఆకలితో వున్నటువంటి ప్రజలకు ఆహారం పంపిణీ చేయడమైనది. ఈ వారం నారాయణ సేవ కు డాక్యుమెంట్ వ్రైటర్ మల్లిఖార్జున కుటుంబం వారు సహకారాన్ని అందించారు. వీరికి ధన్యవాదాలు తెలుపుతూ వీరి కుటుంబానికి మరియు సేవలో పాల్గొన్న వారికి శ్రీ సత్యసాయిబాబా వారి ఆశిస్సులు ఎల్లవేళలా వుండాలని శ్రీ సత్య సాయి సేవా సమితి వారు కోరారు.



## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ సంబరాలు



కదిరి, మేజర్ న్యూస్ : ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ సంబరాలు. పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలోని అడపాల వీధిలో మూడవ అంగన్వాడి సెంటర్ నందు గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ మమత హాజరయ్యారు. అందులో భాగంగా అంగన్వాడి కేంద్రం పరిధిలోని ఐదు మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాను సిడిపిఓ అందించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు పాఠ శాలలో చేర్పించ డానికి గ్రాడ్యుయేషన్ పట్టాను అందించడం జరిగిం దన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు ప్రాథమిక విద్యను బోధించి ఆపై పాఠశాలలో చేర్పిం చేలా చర్యలు చేపట్టి నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న విద్య వల్ల పాఠశాలల చేరే విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుం దని తెలియజేశారు. ప్రతి చిన్నారి అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవడం జరుగు తుందని ఆపై ప్రాథ మిక విద్య చాలా ఉప యోగకరంగా ఉంటుం దన్నారు. తల్లులకు సైతం పౌష్టి కాహారం ఇస్తున్నామని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఇందిరమ్మ, అంగన్వాడి కార్య కర్తలు హరిప్రియ, ఉమా, సుమిత్ర, సరస్వతి, గంగాదేవి, సిబ్బంది పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా ర్యాలీ

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలో యోగా డేను పురస్కరించుకొని గురువారం ఘనంగా యోగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సరస్వతీ విద్యా మందిరం, ఎస్ఎఫ్ఎస్, ట్రినిటీ, కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ సర్కిల్లో మానవహా రంగా ఏర్పడ్డారు. యోగా యొక్క ప్రాధాన్యతను యోగా ట్రైనీ సంధ్య వివరించారు. ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జోజోడే కుమార్, పత్రా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఆర్డీఓ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** యోగా వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆర్ డి ఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 21వ తేదీ శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా పలు విషయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా యోగాకు మంచి ఆదరణ ఉంది అని, వయసుతో నిమిత్తం లేకుండా ఎవరైనా యోగ చేసిన ఎడల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చక్కటి మనశ్శాంతి కూడా లభిస్తుందని తెలిపారు. యోగ కేవలం శారీరిక భంగిమలు మాత్రమే కాదు అని,ఎందుకంటే ఇది శ్వాస వ్యాయాయాలు ధ్యానం, నైతిక సూత్రాలను ఏకీకృతం చేసే ఆరోగ్యానికి సంపూర్ణమైన విధానము అని తెలిపారు. యోగ సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ప్రజలు తప్పనిసరిగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. మానసిక, శారీరక శ్రేయస్సుపై దృష్టి సారించే ఈ ప్రాచీన భారతీయ యోగా అభ్యాసాన్ని ప్రతి ఒక్కరూ అభ్యసించారని తెలిపారు. యోగ అనేది మనసు శరీరాన్ని సమన్వయం చేసే ఒక బ్యాలెన్స్ చర్యగా ఊహించాలని ఆలోచనలు చర్యతో సమలేఖనం చేస్తుందని తెలిపారు. వ్యక్తిగత నెరవేర్పుతో క్రమశిక్షణను ఏకం చేస్తుందని, శారీరక, మానసిక ,ఆధ్యాత్మిక, ఆత్మ అంశాలను ఏకీకృతం చేయడం ద్వారా యోగ ఆరోగ్యము శ్రేయస్సుకు సంపూర్ణ మార్గాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో వేగవంతమైన జీవితాలలో శాంతికి చాలా అవసరమైన మూలం యోగా అని, యోగా ఆసనాల అభ్యాసం బలం ఆవశ్యకతను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. యోగా చేయడం వల్ల నరాలను ఉపశమనం చేస్తూ, మనసుకు ప్రశాంతిని చేకూర్చుతుందని తెలిపారు. అంతేకాకుండా ఆసనాల కండరాలు కీల్లు, చర్మం, మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తాయని, గ్రంధులు, నరాలు, అంతర్గత అవయవాలు ఎముకలు, శ్వాసక్రియ మెదడు యోగా ద్వారా సరి అయిన క్రమంలో పని చేస్తాయని తెలిపారు. యోగా అనేది ఒత్తడి, ఆందోళన, నిరాశను నిర్వహించడానికి, తగ్గించడానికి సమర్థవంతమైన పద్ధతి యోగానే అని తెలిపారు. అంతేకాకుండా ప్రజలందరూ ఉదయాన్నే యోగ చేయడం వల్ల శరీరం చాలా చురుకుగా ఉంటుందని తెలిపారు. యోగ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని బలము సమతుల్యత ఆవశ్యకతను మెరుగుపరుస్తుందని, నిద్రపోవడానికి యోగా మీకు విశ్రాంతిని కూడా ఇస్తుందని తెలిపారు. కావున యోగా విషయములు నిర్లక్ష్యం అనేది మంచి పద్ధతి కాదని వారు తెలియజేశారు.

# గోరంట్ల తహశీల్దారు కార్యాలయంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం తహశీల్దార్ వారి కార్యాలయం నందు రెవెన్యూ దినోత్సవంను తహశీల్దార్ అక్బల్ భాషా మరియు డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్ సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ రెవెన్యూ సహాయకులు మరియు కార్యాలయ సిబ్బంది అందరూ కూడా పాల్గొనడం జరిగింది. అనంతరం తహశీల్దార్ మాట్లడుతూ రెవెన్యూ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది. మరీ ముఖ్యంగా రెవెన్యూ డేను మనము ఈరోజు జరుపుకొనుటకు గల కారణాలను వివరిస్తూ పూర్వం 250సంవత్సరాల నాటికే ఈ వ్యవస్థ ఒకటి ఉన్నదని అప్పటికే భూములు పై పన్ను విధించడం జరిగినది. అదేవిధంగా ఇప్పటి రెవెన్యూ వ్యవస్థలో దాదాపుగా అన్ని డిపార్ట్మెంట్లు కూడా రెవెన్యూ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నాయి. మరియు అన్ని చట్టాలు కూడా దాదాపుగా రెవెన్యూ వ్యవస్థకు అనుసంధానమై ఉన్నాయని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ అన్ని వ్యవస్థలలోని ముఖ్య అధికారులకు ప్రోటోకాల్ అందిస్తుందని, అటువంటి వ్యవస్థ దేశంలో



ఒక్క రెవెన్యూ వ్యవస్థ మాత్రమే గలదని తెలియజేస్తూ రోజు వారి పనుల ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి మరియు ఇతర సేవలు రెవిన్యూ వ్యవస్థ ద్వారా సర్టిఫికెట్లు రూపం లో ప్రతి ఒక్కరికీ సేవలు అందుతున్నాయని, కనుక ఈ వ్యవస్థను మదర్ డిపార్ట్మెంట్ అని కూడా అనవచ్చు అని తెలియజేశారు.

# ఘనంగా రెవెన్యూ డే వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వరరావు పిలుపు మేంకు, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ డేను ఘనంగా రెవెన్యూ ఉద్యోగులు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో ఎం. వెంకట శివరామిరెడ్డి హాజరై పలు రెవెన్యూ సేవలను వారు కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ 20/6/1786 వ సంవత్సరములో రెవెన్యూ డిపార్ట్మెంట్ అని నామకరణం చేసి గుర్తించబడిదని తెలిపారు. రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఎంతో బాధ్యతాయుతంగా పని చేయడం అలవాటు చేసుకోవాలని వారు తెలిపారు. 238 ఏళ్ల తర్వాత ఏపీలో రెవెన్యూ డే ఏర్పాటు కావడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ డే రోజున పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను తప్పనిసరిగా సన్మానించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. దేశానికి స్వాతంత్రం రాకముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుతో ఆంధ్ర బోర్డ్ ఆఫ్ రెవెన్యూ 1953లో ఏర్పాటు కావడం జరిగిందని తెలిపారు. అనంతరం రిటైర్డ్ తాసిల్దార్ వెంకటేశులును ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఆర్ డి ఓ కార్యాలయ, ధర్మారం తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తాసిల్దార్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మకు అభినందనలు

**- గోరంట్ల టిడిపి నాయకులు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బిసి సంక్షేమ హ్యాండ్‌లూమ్స్ మంత్రిగా సవితమ్మ బాద్యతలు చేపట్టినందుకు గోరంట్ల తేదేపా నాయకులు అభినందనలు తెలియజేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గంలో సవితమ్మకు చోటు కల్పించగా బిసి సంక్షేమ శాఖ మంత్రిగా బాద్యతలు చేపడుతున్న సందర్భంగా గోరంట్ల మండలానికి చెందిన బాలకృష్ణ చౌదరి, గౌనివారిపల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఉత్తమ్‌రెడ్డి, మాజీ సర్పంచులు నిడుమామిడి నరేశ్ లు ఆమె కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్చాలను అందజేసి అభినందనను తెలియజేశారు. బిసి సామాజిక వర్గానికి చెందిన సవితమ్మకు బిసి సంక్షేమ శాఖ రావడం ఆనందదాయకమని, ఈమె సారథ్యంలో బిసిలకు, చేనేతలకు కావాల్సిన సహాయ సహకారాలు అందుతాయని ఈ సందర్భంగా వారన్నారు.



# ఘనంగా రెవెన్యూ దినోత్సవం..



**రామగిరి, మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా ధర్మవరం డివిజన్ రామగిరి మండలం నందు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకున్నారు. వారు మాట్లాడుతూ 238 ఏళ్ల తర్వాత ప్రతి ఏటా జూన్ 20 న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు.రెవెన్యూ దినోత్సవం సందర్భంగా విశ్రాంతి తహశీల్దార్ బి మధుసూదన రావు మరియు గ్రామ రెవెన్యూ అధికారి వై సుబ్రమణ్యం లకు రామగిరి తహసీల్దార్ రమణి ,రెవెన్యూ సిబ్బంది అంతా కలసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు, వీఆర్వోలు , పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సుజల తాగునీటి పథకానికి భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం మలసముద్రం పంచాయతీ జక్కసముద్రం గ్రామంలో ఎన్టీఆర్ సుజల తాగునీటి పథకానికి సంబంధించి గురువారం సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సంయుక్త, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరి మిత్ర గంగాధర్ తదితరులు కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మలసముద్రం పంచాయతీ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి రూ.30వేలు వితరణ



**ధర్మవరం మేజర్ న్యూస్** మండలంలోని ఏలుకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆగ్రామానికి చెం దిన దాతలు కంసల దేవేంద్ర ఆచారి, కుమారి అక్క తమ్ముడు కలిసి పాఠశాల అభివృద్ధికి రూ.30వేలు నగదును ఆపాఠశాల హెచ్‌ఎం హనుమంతరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పాఠశాలలో పలు సబెక్టులకు ఉపాధ్యాయులు సరిపడలేనందున విద్యార్థులకు చదువుకు ఇబ్బందులు అవుతుందోని తన దృష్టికి రావడంతో ఈ నగదును వితరణ చేశానన్నారు. ఈ నగదుతో గ్రామంలోని చదువుకున్న వారితో చదువు చెప్పించి. వారిని వేతనం అందజేయాలని ఉపాధ్యాయులు దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా పాఠశాలలోని తాగునీటికి, ఇతర అవసరాల నిమిత్తం ఇంకా నాతోపాటు మరికొంతమంది వితరణ చేస్తామని, మా గ్రామంలోని పాఠశాలలో ఎటువం టి ఇబ్బందులు లేకుండా చేయూతని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దాతలను గ్రామస్థులు, ఉ పాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవెన్యూ దినోత్సవం



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులు రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తురకలపట్నం గ్రామానికి చెందిన రామాంజనేయులు అనే రైతు వన్ బి, పాస్ బుక్కు కోసం దరఖాస్తు చేసుకొని రెండు నెలలు గడిచిన రికార్డులలో చేర్చలేదని వాపోయాడు. సమస్యలు విన్న డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తగు న్యాయం చేస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులు భూమి పంచే విషయంలో విభాగ దస్తావేజులు రాసుకొని వస్తే జరగబోయే కాలానికి సమస్యలు వస్తాయని కావున రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని మా దృష్టికి తీసుకుని వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రామ్మోహన్, బాబా, అనిల్, సర్వేర్లు రైతులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల సమగ్ర అభివృద్ధి

## – పట్టణ అధ్యక్షులు మనోహర్



ముదిగుబ్బ,మేజర్ న్యూస్ : మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరి ష్కారం, ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీ ల అమలు, ప్రజా సంక్షేమ అభివృద్ధి రాష్ట్ర కై వైద్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో నెరవేర్చి మండల అభివృద్ధి సాధిస్తామని పట్టణ టిడిపి అధ్యక్షులు మనోహర్ తెలిపారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ వైకాపాలనలో ప్రజల ప్రధాన సమస్యల పరి ష్కారంలో విఫలమ య్యారని, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టలేదని, కనీస మౌలిక వసతుల కల్పన ఏర్పాటులో సైతం విఫలమయ్యా రన్నారు. తద్వారా మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాల య్యారన్నారు. తద్వా రా మండల ప్రజలు గత ఐదు సంవత్సరా లలో తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మండ లంలో నెలకొన్న ప్రధాన సమస్యలను గతంలో సత్య కుమార్ యాద వ్, పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింద న్నారు. మండల కేంద్రంలో ప్రజలు ఎదు ర్కొంటున్న ప్రధాన సమస్య 30 పడుకల ఆసుపత్రి నిర్మాణం, డిగ్రీ కళాశాల ఏర్పా టు, హిందూ స్మశాన వాటిక, ముస్లిం కబర్తన్ నిర్మాణం, ఈద్గా నిర్మా ణం, తాగునీటి శాశ్వత పరిష్కారం, దెబ్బతిన్న రహదారులు కల్వర్టుల నిర్మాణం వంటి సమస్యలను వారి దృష్టికి తీసుకొని రావడం జరిగిందన్నారు. ప్రస్తు త నూతన కూటమి ప్రభుత్వంలో సమస్య ల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నట్లు వారు తెలిపారు అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభి వృద్ధి పథకాలు ప్రజలకు అందివ్వడా నికి, ఎన్నికల హామీలు నెరవేర్చుడానికి కట్టుబ డి ఉన్నట్లు వీటిని సకాలంలో పరిష్కారా నికి చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. దశాబ్ద కాలంగా మొం డి గోడలుగా పరిమిత మైన 30 పడకల ఆసుపత్రి నిర్మాణం వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆధ్వ ర్యంలో సకాలంలో పూర్తి చేయాలా చర్య లు చేపట్టడం జరిగిం దన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి శాశ్వత పరిష్కారం కొరకు యోగివేమన రిజర్వాయర్, జిల్లేడు మండల రిజర్వాయర్ల నుండి పైపులైన్ల ద్వారా తీర్చనున్నట్లు వారు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైలు ఆపడానికి ప్రభు త్వానికి నివేదికలు పంపనట్లు వారు తెలి పారు. సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల సమగ్ర అభి వృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్య క్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, కనుమ చంద్ర, బాలచంద్ర, ఆంజనేయులు, అమీ ర్ భాష, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నల్లచెరువులో "నేను బడికిపోతా"

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అదేశాలు మేరకు ప్రధానోపాధ్యాయు రాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నేను బడికిపోతా కార్య క్రమంపై పాఠశాల నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై మానవహారంగా ఏర్పడి నేను బడికి పోతా అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి తిరుపాల్ నాయిక్ హాజరయ్యారు. మండల కేంద్రంలోని పుర విధుల గుండా ర్యాలీ కార్యక్రమం నిర్వహిం చారు. ఎంఈఓ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి మల్లి పాఠశాలకు చేర్పించే విధంగా రాష్ట్ర ప్రభు త్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు.ప్రతి ఒక్కరూ బడి వయసు పిల్లలను పాఠశాలకు పంపించా లని, విద్యకు మించిన సంపద ఏది లేదని జ్ఞానన్ని పెంచుకొడవం ద్వారా ఉన్నత మైన స్థాయికి వెళ్ళడం చాలా సులభం అని అన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యయులు శ్రీనాథ్ రెడ్డి, సుబహాన్, హరినాథ్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, మార్టిన్, రమాదేవి, సృజనా, సౌజన్య, లక్ష్మిరాణి, రెడ్డెమ్మ, అనిత పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవం

### – సీనియర్ విఆర్ఎలకు సన్మానం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల రెవెన్యూ కార్యా లయంలో తహ శీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో గురు వారం రెవిన్యూ దినో త్సవ వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు. మండల పరిధిలోని సేవలు అంది స్తున్న సీనియర్ వి.ఆర్.ఏ లను దృశ్యా లువులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ చాలా ఏళ్ల తరువాత రెవిన్యూ దినోత్సవ నిర్వహణ జరపడం ఆనందదా యకం అన్నారు. రెవిన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న భూ. వ్యవహారాలు, పలు ప్రయోజ నాలు కోసం అందించే ధృవీకరణ పత్రాలు, పై అవగాహన కల్పిం చారు. రెవిన్యూ సమస్యలు సకాలంలో పరిక్షరస్తామని, పాత పద్ధతిలోనే ఓన్.బి, ఇతర సేవలు అందు తాయని తెలిపారు. అనంతరం సీనియర్ విఆర్ఏ లు వెంకట దాస్, నరసింహులును సన్మానించారు. కార్య క్రమంలో డిప్యూటీ తహశీల్దార్ క్రాంతి, రీసర్వే డిటి రమ ణబాబు, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్, విఆర్వోలు జ్యోతి, నిర్మల, సుశీల, నీలకంఠ రెడ్డి, రబ్బానీ, అరవింద్, ఇమ్రాన్, సర్వేయర్లుశిరీష, సుజాత, నాగేంద్ర రెడ్డి, బాబా, హరిష్, షేక్షా వలి, విఆర్ఏ లు పతి, రవి, రంగస్వామి, రమణ, శంకరప్ప, సుబ్బయ్య లు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి అనుసంధానం చేయడం హర్షణీయం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకం ఉపాధి పనులు వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ కూటమి ప్రభుత్వం అయిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన మొదటి సంతకం చేయడం బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశాడు. కేంద్ర ప్రభుత్వం సహకారం కూటమి ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకోవడం వలన ఉపాధి పనులు వ్యవసాయానికి అనుసంధానం చేయడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జనసేన నాయకులు టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నో కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాము

## లేపాక్షి ఎస్ఐ గోపికి ఉత్తమ అవార్డు

లేపాక్షి మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా లేపాక్షి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక



నిఘాతో , ప్రశాంత వాతావ రణంలో ఎన్నికల జరిగే విధంగా విధి నిర్వహణలో కీలక పాత్ర పోషించిన లేపాక్షి ఎస్ఐ గోపికి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ప్రత్యేకంగా అభినందించి ఉత్తమ అవార్డు ను అందజేశారు.

## ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ సాయి బాబా ఆలయం నందు ఆలయ కమిటీ వారు సహకారంతో గురువారం శ్రీ వేంకటే శ్వర అసుపత్రి వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కి విశేష స్పందన లభించింది. 200మందికి పైగా శిబిరం కు వచ్చి సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకు న్నారు. షుగర్ , బీపీ, ఈసీజి, ఎక్సరే వంటి పరీక్షలు చేశారు.డాక్టర్ బాల కిషోర్ పాల్గొన్న రోగులకు వైద్య పరీ క్షలు అనంతరం తగు సూచనలు చేస్తూ మందులు అందించి, అవసరమైన వారికి చికిత్సల కోసం రెఫర్ చేశారు. ఉచిత వైద్య శిబిరం పట్ల తన ప్రజ ల్లో అవగాహన కల్పించి, నిరంతరం పేద వారికి సహాయం అందించేకి ముందుగా ఉండే కరే రవి శంకర్కు ఆసుపత్రి వైద్యులు, ప్రజలు ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు. శ్రీ సాయి బాబా అస్సీసులతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని రవిశంకర్ తెలిపారు.

## రైతు భరోసా సొమ్మును తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి

కదిరి (అమడగూరు) మేజర్ న్యూస్: రైతులు పంట సాగు చేసేందుకు సమ యం దగ్గర పడుతుం డడంతో పంటల సాగు చేసుకునేందుకు గత ప్రభుత్వం జగనన్న రైతు భరోసా సొమ్ము ను మే నెలలోనే రైతులు ఖాతాల్లో జమ చేసే వారిని అయితే కొత్త ప్రభుత్వం ఇంత వరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము ను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయా లని జడ్పిటిసి భర్త, వైసిపి నాయకులు శివ శంకర్ రెడ్డి ప్రభుత్వా న్ని డిమాండ్



చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కు ఖరీఫ్ సీజన్ సంద ర్భంగా విత్తన వేసేందు కు రైతు భరోసా సొమ్మును రైతుల ఖాతాలో జమ చేస్తే రైతులు పంటల సాగు చేస్తారని ఆయన తెలిపారు.

## సిఐ ఈరన్నకు ఉత్తమ అవార్డు



లేపాక్షి మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘాతో లేపాక్షి మండలంలో ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన హిందూపురం రూరల్ సీఐ ఈరన్న కు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ప్రత్యేకంగా అభినందించి ఉత్తమ అవార్డును అందజేశారు.

## నారా భువనేశ్వరి జన్మదిన వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి జన్మదిన వేడుకలను ఘనంగా తెలుగు తమ్ముళ్లు నిర్వహించారు. గురువారం హనుమాన్ సర్కిల్ లో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో చంద్రబాబును దుర్మార్గంగా అరెస్టు చేసినప్పుడు నిరసన తెలుపుతూ భువనేశ్వరి రాష్ట్రమంతా తిరిగి నిజం గెలవాలి అన్న నినాదంతో ప్రజాక్షేత్రంలో అందరికీ తెలిసే విధంగా తెలిపారన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ గా ఆమె ఎన్నో ప్రజాసేవ కార్యక్ర మాలలో పాల్గొంటున్నారన్నారు. ఎప్పుడు ఇంటి నుంచి బయటకు రాని ఆమె చంద్రబాబు పట్ల జరిగిన అన్యాయాన్ని సహించలేక ఊరూరా తిరిగి ప్రజల్లో చైతన్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టి యన్ ఎస్ ఎఫ్ నాయకులు రామాంజనేయులు, బేకరీ నాయుడు, భీమినేని కిష్టప్ప, చెన్నప్ప, తిరుపాల్, రంగనాథ్, నారాయణప్ప పాల్గొన్నారు.



## ఐఎస్ఓ ప్రమాణాలతో

# తహశీల్దార్ కార్యాలయం ఉండాలి

- స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో మరమ్మతు పనులను చేపట్టాలి
- తాడిపత్రి తహశీల్దర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం మేజర్ న్యూస్ : తాడిపత్రి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని మండల మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేయడంలో భాగంగా ఈరోజు తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశామన్నారు. ఐఎస్ఓ ప్రమాణాలతో తహసీల్దార్ కార్యాలయం ఉండాలన్నారు.

నాణ్యతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి తహసీల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయాలన్నారు. కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు



అందించాలన్నారు. అనంతరం పట్టణంలోని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మెజిస్ట్రేట్ కోర్టులో అవసరమైన మరమ్మత్తు పనులను ఆర్.అండ్.బి ఎస్ఈ ద్వారా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, కార్యాలయపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కరువు నివారణ, రైతాంగాన్ని ఆదుకునేందుకు

# రూ.10 వేల కోట్లు ప్రకటించాలి..

- కేంద్ర కరువు బృందానికి ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుల విజ్ఞప్తి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలో తీవ్ర కరువు దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని, అతివృష్టి, అనావృష్టితో గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఈ పరిస్థితుల్లో కేంద్ర కరవు బృందం అనంత కరువును ప్రత్యేకంగా గుర్తించి జిల్లాలో కరువు నివారణకు, రైతాంగాన్ని ఆదుకునేందుకు రూ. 10 వేల కోట్లు కేటాయించాలని సీపీఎం ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు కోరారు. గురువారం నగరంలోని ఆర్అండ్బి గెస్ట్హౌస్లో కేంద్ర కరువు బృందం సభ్యుడును ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్రెడ్డి, జిల్లా నాయకులు ఒన్నూరప్పలు కలసి వినతిపత్రం అందచేశారు.



ఈ సందర్భంగా చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత నాలుగైదు సంవత్సరాలుగా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రాక పోవడంతో చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో అన్నదాతలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కేంద్ర కరువు పర్యటన సందర్భంగా జిల్లా రైతాంగాన్ని ఆదుకునే విధంగా కేంద్రానికి నివేదించాలని కోరారు. జిల్లాలో కరువు నివారణకు రూ.10 వేల కోట్ల రూపాయలు ప్రత్యేక ఫ్యాకేజి ప్రకటించాలన్నారు. రైతుల పంట రుణాలు ప్రైవేటు అప్పులతో సహా ఒకేసారి మాఫీ చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు స్కేలు ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపరిహారం కనీసం 10 ఎకరాల వరకు ఇవ్వాలని కోరారు. పెట్టుబడి సాయం కుటుంబం ఆధారంగా కాకుండా, ఎకరాల ఆధారంగా కనీసం ఎకరాకు రూ.10 వేలు, 10 ఎకరాల వరకు ఇవ్వాలన్నారు. డ్రిఫ్, స్ప్రింకర్లపై జిఎస్టీ రద్దుచేసి, ధరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు 90 శాతం సబ్సిడితో ఇవ్వాలన్నారు. జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్లో వున్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు గ్రామ పంచనామా ఆధారంగా రూ. 10 లక్షలు పరిహారం ఇవ్వాలని , అన్ని గ్రామాలలో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేసి దాణా, మందులు 90 శాతం సబ్సిడితో ఇవ్వాలని కేంద్ర కరువు బృందం సభ్యుడిని చంద్రశేఖర్రెడ్డి కోరారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ..



మాలేరియ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి ఆరోగ్య కేంద్రంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీని బుధవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ ఆధ్వంలో వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా జ్వరం ముఖ్యంగా ఆడ అనాఫిలిస్ దోమ రాత్రి పూట కుట్టడం ద్వారా వస్తుందన్నారు. కాబట్టి ప్రజలు అందరూ ఇంటి పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాత్రి పూట దోమ తెరలు ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం గ్రామాల్లో ప్రజలు డ్రేడే పాటించాలని సూచించారు. వైద్యసిబ్బంది తప్పకుండా గ్రామాలల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో సీహెచ్వో లక్ష్మి నారాయణమ్మ, సూపర్వైజర్ లు విజయలక్ష్మి ,ఎస్. రాము ల్యాబ్ టెక్నీషియన్ హరి, ఫార్మాసిస్టు బాబూరావు, స్టాఫ్ నర్సులు జయలక్ష్మి, రేష్మ, సుందరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు



## ప్రభుత్వ పాఠశాలల్లో

# నాణ్యమైన విద్య అందించాలి

- సమగ్ర శిక్ష ఏపీసీ వైఖోమ్ నిదియా దేవి

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త వైఖోమ్ నిదియా దేవి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం ఆమె వజ్రకరూరు మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. విద్యార్థు లతో ముచ్చటించారు అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏపీసి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడం ద్వారా పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చ న్నారు. పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని గుర్తు చేశారు. కొద్దిసేపు ఉపాధ్యాయునిగా విద్యార్థులకు గణితం బోధించారు. ఐఎఫ్పి ప్యానల్స్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో అనేక విషయాలు ముచ్చటించారు. అనంతరం ఏపీసి స్టూడెంట్ కిట్స్ వజ్రకరూరు మండల స్టాక్ పాయింట్ ను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. కిట్స్ సకాలంలో విద్యార్థులకు చేరాలని ఎంఈఓ తిమ్మప్ప, ఎర్రిస్వామిలను ఆదేశించారు.

# దళిత మహిళ ఎమ్మెల్యేకు రాష్ట్ర హోంమంత్రి పదవీ ఇవ్వడం హర్షనీయం..

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రం క్యాబినెట్‌లో దళిత మహిళ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు రాష్ట్ర హోంమంత్రి పదవీ ఇచ్చి దళితులకు సముచిత గౌరవం కల్పించారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు కొనియాడారు. గురువారం నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో దళిత గిరి జన బడుగు బలహీనవర్గాల పైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, మానభంగాలు చేస్తూ భూములను లాక్కొని చిత్రహింసలకు గురిచేశారన్నారు. పలువురు ఎస్సీ,ఎస్టీలు ప్రాణాలు కూడా కోల్పోయారన్నారు. నూతన హోంమంత్రి అనిత గత ఐదుసంవత్సరాలుగా ఎనిమిది వేళ పై చిలుకు దాడులు జరిగాయని, వీటి అన్నింటిపై విచారణ జరిపించాలని దోసుల్ని శిక్షించాలని కోరారు. జిల్లా నుంచి ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పయ్యావుల కేశవ్ కరవుకు నిలయమైన అనంతపురము జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గత ఐదేళ్లుగా నిరుపయోగంగా మారిన ఎస్సీ కార్పొరేషన్‌కు రేపటి నుంచి ప్రారంభమయ్యే మొదటి బడ్జెట్‌లోనే నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. అనంతపురము ఎమ్మెల్యేగా గెలుపొందిన దగ్గుపాటి ప్రసాద్ రాజకీయ జీవితం రాప్తాడు నుంచి ప్రారంభమైందని, ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని, అనంత నగరాన్ని కూడా అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నామని, ఆయనకు ఎల్లాప్పుడు ప్రజా సంఘాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగనిపల్లి కుళ్ళయప్ప, కోటప్ప,నారాయణస్వామి, సురేష్, అశోక్ ఈగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసిఎఫ్ 28వ వార్షికోత్సవం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అరవింద్ నగర్ లోని జీసస్ కంపాషన్ చర్చ్ లో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసిఎఫ్) 28వ వార్షికోత్సవాన్ని జిల్లా అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు మోజస్ అనిల్ కుమార్ ప్రార్ధన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొతారి విక్టరీ డేనియల్ మాట్లాడుతూ ఏఐసిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దెపాటి విజయరాజు దళిత క్రైస్తవుల హక్కులు, సంక్షేమం గురించి ప్రారంభించిన ఏఐసిఎఫ్ నేటికీ 28 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏఐసిఎఫ్ ను మరింత బలోపేతం చేసి క్రైస్తవులకు అండగా నిలిచేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి కాంతి జాన్ వెస్లీ, ఐసిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ రావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ సభ్యులు నెల్లూరి కిరణ్ కుమార్, ప్రణయ్, జీవన్ షాలెం, జిల్లాలోని పాస్టర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధిగా పేరు మార్చడం హర్షనీయం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంబేద్కర్ విదేశీ ఉన్నత విద్య పథకాన్ని పేరు మార్చి జగనన్న విదేశీ విద్య దీవెన పథకంగా మార్చి మహానీయుడిని అవమానించారని, అదే వైఎస్ జగన్ పతనానికి నాంది పలికాందని, నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జగనన్న విదేశీ విద్య దీవెన పథకాన్ని డా. బిఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధిగా పేరు మార్చడం హర్షనీయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఎస్సీ,ఎస్టీ రైతులకు పని ముట్లు , ట్రాన్స్ఫార్మర్స్, ట్రాక్టర్లు ఇవ్వాలన్నారు. నిరుద్యోగులకు సబ్సిడితో స్వయం ఉపాధి రుణాలు, దళతులకు భూమి కొనుగోలు పథకం ద్వారా భూములు పంచాలని కోరారు. గతంలో ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా అమలయ్యేలా పథకాలన్నింటిని పున:రుద్దరించాలని కోరారు. గత ప్రభుత్వంలో లీడ్‌క్యాప్ నిలిపివేశారని, ప్రభుత్వం మారినందున లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ (లిడ్ క్యాప్)ను మొదలుపెట్టి కృష్ణా ప్రసాద్ లాంటి నిజాయితీ అధికారిని నియమించాలని బీసీఆర్ దాస్ కోరారు.

# మెరుగైన వైద్య సేవలందించాలి..

**- డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్**



పామిడి, మేజర్ న్యూస్ : కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని సీహెచ్సీని గురువారం సాయంత్రం ఆకస్మింగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. త్వరలో మరింత మంది వైద్యులు నియమితమవుతారన్నారు. ఆసుపత్రిలో రోగులతో ఎలాంటి వైద్య సేవలకు నగదు వసూళ్లు చేయకూడదన్నారు. ప్రభుత్వా సుపత్రిలో కాన్పులను పెంచాలన్నారు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే డెలివరీ కేసులనుజిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు సిఫారసు చేయకూడదని హెచ్చరించారు.అలాగే ఆసుపత్రిలోని హెడ్ నర్సు శివకుమారిపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. ఆరోపణలుపై తగిన ఆధారాలు లభ్యమయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యవాదులపై ఉపా కేసులను రద్దు చేయాలి

**- సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకుల నిరసన**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రజాస్వామిక వ్యాదులు, సామాజికవేత్త అరుంధతి రాయ్, ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుసేలన్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, నీట్ అక్రమాలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి టి.యస్.వలి, ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు రొద్దం శివకుమార్, జిల్లా కన్వీనర్ బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం దేశంలోని ప్రజాస్వామ్య వ్యక్తులపై తప్పుడు కేసులు పెడుతూ వాళ్ల గొంతులు నొక్కడానికి చూస్తుందన్నారు. ఈ క్రమంలోనే అరుంధతి రాయ్, షేక్ షౌకత్ హుస్సేన్‌లపై అక్రమ కేసులు పెట్టి అణిచివేయాలని ప్రయత్నించిందన్నారు. వెంటనే ఎన్డీఏ ప్రభుత్వం ఉప కేసులను ఎత్తివేయాలన్నారు. 2024 లో జరిగిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి తక్షణమే ఎన్ టి ఏ ను రద్దు చేసి, బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మళ్లీ నీట్ పరీక్షను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా ,జిల్లా నాయకులు పరుశురాం,మహిళసంఘం సుజాతమ్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్,హేమంత్, అనిల్, మారుతి, అరవింద్, నరేంద్ర, భారత్, శ్రవణ్ కుమార్, రఘు, అనిల్,మనోజ్ ,తదితర విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు కనీసం మద్దతు ధర పెంచడంపై హర్షం



కదిరి, మేజర్ న్యూస్ : ఎన్ డి ఏ ప్రభుత్వం మొదటి క్యాబినెట్ సమావేశంలో రైతుల కోసం కనీస మద్దతు ధరను రెట్టింపు చేయడంపై బీజేపీ కిసాన్ మోర్చ ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి వర్షం వ్యక్తం చేశారు. దేశంలో శాతం పైన వ్యవసాయం మీద ఆధారపడి ప్రజలు జీవిస్తున్నట్లు తెలిపారు. రెట్టింపు చేయడంపై రైతులకు ఎంతగానో ఉపయో గప డుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోడీ దేశంలోని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న హామీని నిలబెట్టుకు న్నారని కొనియాడారు. దేశంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చిత్ర శుద్ధితో పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన వివరించారు. మద్దతు ధర పెంచిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర క్యాబినెట్ లకు చింత శరత్ కుమార్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా రెవెన్యూ డే

పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ డేను రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ను పచ్చటి తోరణాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. రెవెన్యూ శాఖ విశిష్టతను తహసీల్దార్ చంద్రశేఖరానాయక్, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణరెడ్డి వివరించారు. అనంతరం రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి రామ కృష్ణను శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ రథ సారథి.. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రగతి సారథి

కదిరి, మేజర్ న్యూస్ : ద్వారకతిరుమలరావు 2021లో కోవిడ్ సమయం ఆర్టీసీ లో మేనేజింగ్ డైరెక్టరు గా బాధ్యతలు చేపట్టి ఏపిఎస్ ఆర్టీసీని ప్రగతి పథం లో నడిపిం చారు. కోవిడ్ లో చని పోయిన వేలాది కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున క్రెడిట్ కోపరేటివ్ సోసైటి నుండి, రూ.5 లక్షలు స్టేట్ బ్యాంక్ నుండి అదనంగా ఇప్పించిన ఘనత తిరుమలరా వుదే. దాదాపు 2,111 మందికి కారుణ్య నియమకాల క్రింద జూనియర్ అసిస్టెంట్, కండక్టర్లు, ఆర్టీసీ కానిస్టేబుల్,శ్రామిక్ పోస్టులను ఇప్పించిన మానవతావాది. కదిరి డిపో కు నూతన ఇంద్ర బస్సులు మంజూరు చేశారు. ఆర్టీసీ ఎండిగా వున్నప్పుడు 2022 లో కదిరి పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీన రసింహ స్వామిని దర్శనం కొన్నారు. నేడు సంస్థలో ప్రమాదాల వల్ల చనిపోతున్న ఉద్యోగులకు దేశంలోనే ప్రప్రథమంగా రూ.కోటి రుపాయలను ఆర్థిక సహాయం ను బాధిత కుటుంబాలకు స్టేట్ బ్యాంక్ వారితో ఇప్పిం చి, ఆర్టీసీ ఉద్యోగులకు దేవుడయ్యాడు. నేడు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు రథసారథి అయిన సందర్భముగా ద్వారకా తిరుమల రావుకి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన కదిరి డిపో ఎన్.ఎం.యు ఉపా ధ్యక్షుడు హరిమోహన్, ఎన్.వి.రమణ, కార్య. దర్శి బైరిశెట్టి, రామ చంద్ర,రామక్రిష్ణ తదితరులు తెలియ జేశారు.



# రక్తదానం చేస్తే ప్రాణదానం దానం చేసినట్లే..

**-సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం అవుతుందని సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో శ్రీ చౌడేశ్వరి సేవా సమితి బీ రే శ్రీరాములు, రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి సేవా సమితి వారు, రక్తదాతలు, పలువురు ప్రముఖులు, ఆసక్తిగల రక్త దాతలు ఈ శిబిరాన్ని విజయవంతం చేశారు. అనంతరం సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేశులు మాట్లాడుతూ ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదాతలు ఇటువంటి సేవా కార్యక్రమములో పాల్గొనడం మానవతా విలువలను పెంచుతాయని తెలిపారు. రక్తదానం ఇచ్చుటదో అపూహలుకు పాల్పడవద్దని, మీరిచ్చే రక్తదానం ఎంతోమందికి పునర్జన్మను ఇస్తుందని తెలిపారు. ప్రస్తుతం రక్తదాన కొరత అధికంగా ఉందని, రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకొని రక్తదానం ఇవ్వటలో ఆసక్తి చూపాలని తెలిపారు. అనంతరం బీరే శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి రక్తము ఎంతో విలువైనదని, రక్త దాతలు ఇచ్చే ప్రతి బొట్టు ప్రాణాన్ని నిలబెడుతుందని, ఇప్పటికే చాలాసార్లు రక్తదాన శిబిరమును



నిర్వహించడం జరిగిందని, ఇందుకు సహకరించిన వారందరికీ కూడా హృదయపూర్వక శుభాకాంక్షలు వారు తెలియజేశారు, తల సేమియా వ్యాధులకు, గర్భిణీ, బాలింతలకు, ప్రమాదవశాత్తు గాయపడిన వారికి రక్తం ఎంతో అవసరం ఉందని తెలిపారు. 32 మంది రక్తదానాన్ని ఈ శిబిరంలో ఇవ్వడం జరిగిందన్నారు. వీరందరికీ సర్టిఫికెట్లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేయడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్య క్రమంలో కేతా లోకేష్, బోనాల శివయ్య, పడికేరి నాగరాజు, ఉమ్మ డిశెట్టి ప్రసాద్, మేకల శివయ్య, దాసరి శివశంకర్ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమములో ఎంతో సంతృప్తి ఉంది

**- శ్రీ సత్య సాయి భజన మండలి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సేవా కార్యక్రమంలో నిర్వహించడంలో ఎంతో సంతృప్తి సంతోషం ఉంటుందని శ్రీ సత్య సాయి భజన మండలి పాత భజన మందిర నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 200 మంది రోగులకు పాలు, బ్రెడ్డు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతలుగా పోడమల రాగని వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నటువంటి ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతలే కీలకంగా ఉన్నారని, వారి సహాయ సహకారాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి భజన మండలి వారు చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తాయని తెలిపారు. దాతల యొక్క సహకారం మరో రానిదని తెలిపారు. అనంతరం రోగులు ఆసుపత్రి సిబ్బంది తరపున వారు కృతజ్ఞతలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి పాత భజన మందిరం సత్యసాయి వాలంటీర్లు పాల్గొన్నారు.

# యోగాకు ఆదరణ పెరుగుతోంది

## -నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** యోగా, సంస్కృత పదం "యుజ్" నుండి ఉద్భవించింది, దీని అర్థం "యోక్" లేదా "ఐక్యం" డా. శ్రీలత కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్ కిమ్స్ సవీర, అనంతపురం స్పష్టం చేశారు. ఇది కేవలం శారీరక భంగిమలు మాత్రమే కాదు, ఎందుకంటే ఇది శ్వాస వ్యాయామాలు, ధ్యానం మరియు నైతిక సూత్రాలను ఏకీకృతం చేసే ఆరోగ్యానికి సంపూర్ణమైన విధానం.

యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మానసిక మరియు శారీరక శ్రేయస్సుపై దృష్టి సారించే ఈ ప్రాచీన భారతీయ అభ్యాసాన్ని గుర్తించే రోజు ఇది. ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఆదరణ బాగా పెరిగింది. యోగా అనేది మనస్సు మరియు శరీరాన్ని సమన్వయం చేసే ఒక బ్యాలెన్సింగ్ చర్యగా ఊహించండి, ఆలోచనను చర్యతో సమలేఖనం చేస్తుంది మరియు వ్యక్తిగత నెరవేర్పుతో క్రమశిక్షణను ఏకం చేస్తుంది. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక మరియు ఆత్మ అంశాలను ఏకీకృతం చేయడం ద్వారా యోగా ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు సంపూర్ణ మార్గాన్ని అందిస్తుంది. ఇది మన వేగవంతమైన జీవితాలలో శాంతికి చాలా అవసరమైన మూలం.

యోగా ఆసనాల అభ్యాసం బలం మరియు వశ్యతను అభివృద్ధి చేస్తుంది. అదే సమయంలో మీ నరాలను ఉపశమనం చేస్తుంది మరియు మీ మనస్సును ప్రశాంతపరుస్తుంది. ఆసనాలు కండరాలు, కీళ్ళు, చర్మం మరియు మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. గ్రంథులు, నరాలు, అంతర్గత అవయవాలు, ఎముకలు, శ్వాసక్రియ



మరియు మెదడు యోగా ద్వారా సరైన క్రమంలో పనిచేస్తాయి.

యోగా ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశను నిర్వహించడానికి మరియు తగ్గించడానికి సమర్థవంతమైన పద్ధతిని అందిస్తుంది మరియు అనేక అధ్యయనాలు మానసిక స్థితి-సంబంధిత రుగ్మతలపై యోగా యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి.

సాధారణంగా, యోగాభ్యాసం ఉదయం లేదా సాయంత్రం ప్రారంభంలో చేయవచ్చు. ఉదయం యోగా సెషన్ చాలా చురుకుగా ఉంటుంది.

### యోగా వల్ల కలిగే లాభాలు

1.యోగా వెన్నునొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది.
2.యోగా ఆర్థరైటిస్ లక్షణాలను తగ్గించగలదు.
3.యోగా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది
4.యోగా బలం, సమతుల్యత, వశ్యతను మెరుగుపరుస్తుంది.
5.మీరు బాగా నిద్రపోవడానికి యోగా మీకు విశ్రాంతినిస్తుంది.
6.యోగా అంటే మరింత శక్తి , ప్రకాశవంతమైన మనోభావాలు.
7.ఒత్తిడిని నియంత్రించడంలో యోగా మీకు సహాయపడుతుంది.
8.యోగా మిమ్మల్ని సహాయక సంఘంతో కలుపుతుంది.
9.యోగా మెరుగైన స్వీయ సంరక్షణను ప్రోత్సహిస్తుంది.